## స్ట్రాటజీ అంటే ఇదే మరి: ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నా..

# మాకు ఇంకో లక్ష్యం ఉంది: ధోనీ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఐదు సార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కథ ముగిసినట్టే కనిపిస్తుంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ప్లే ఆఫ్స్ కు వెళ్లే అవకాశాలు లేవు. ఈ సీజన్ లో అత్యంత ఘోరంగా ఆడిన జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. తొలి మ్యాచ్ లో సొంతగడ్డపై గెలిచి గ్రాండ్ గా సీజన్ ను ఆరంభించినా ఆ తర్వాత వరుస పరాజయాలు ఆ జట్టును కృంగదీశాయి. దీనికి తోడు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరం కావడం వారికి అతి పెద్ద మైనస్. గైక్వాడ్ లేకపోవడంతో చెన్నై ప్రస్తుతం ధోనీ నడుస్తున్నాడు. ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ మొత్తం 8 మ్యాచ్ ల్లో ఆడితే రెండు విజయాలు మాత్రమే సాధించింది. ఒక జట్టు ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు సాధించాలంటే 8 మ్యాచ్ ల్లో విజయం తప్పనిసరి. 7 మ్యాచ్ లు గెలిచినా వెళ్లాలంటే అదృష్టం కలిసి రావాలి. చెన్నై ఈ సీజన్ లో మరో 6 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఈ ఆరు మ్యాచ్ ల్లో గెలిస్తేనే ఆ జట్టు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడిపోయినా టోర్నీ నుంచి 99 శాతం నిష్క్రమిస్తుంది. ఆదివారం (ఏప్రిల్ 20) ముంబై ఇండియన్స్ తో ఓడిపోయిన తర్వాత చెన్నైకి ఈ పరిస్థితి వచ్చింది. ఏకపక్షంగా జరిగిన ఈ మ్యాచ్ లో 177 పరుగుల లక్ష్యాన్ని ముంబై మరో 26 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. " మొదట మా లక్ష్య ప్లే ఆఫ్స్ వెళ్లేందుకు ప్రయత్నించడం. ఒకవేళ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించకపోతే.. వచ్చే సీజన్ కు మంచి ప్లేయింగ్ 11 తయారు చేయడం మీద దృష్టి పెడతాం". అని ధోనీ అన్నాడు. ధోనీ మాటలను బట్టి చూస్తే ఈ సీజన్ లో చెన్నై యంగ్ ప్లేయర్లకు ఎక్కువ అవకాశాలను ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. ఆయుష్ మాత్రే, షేక్ రషీద్ ఆడిన తొలి మ్యాచ్ లో రాణించారు. వీరి మీద ఎక్కువ దృష్టి పెట్టి మంచి ప్లేయర్లుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయొచ్చు.

వాంఖడే వేదికగా ఆదివారం (ఏప్రిల్ 20) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టింది. భారీ ఛేజింగ్ లో స్టార్ బ్యాటర్లు సూర్య కుమార్ యాదవ్(30 బంతుల్లో 68: 6 ఫోర్లు, 5 సిక్సర్లు), రోహిత్ శర్మ(45 బంతుల్లో 76: 6 సిక్సర్లు, 4 ఫోర్లు) చెలరేగడంతో ముంబై సునాయాస విజయాన్ని అందుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ముంబై 15.4 ఓవర్లలో వికెట్ కోల్పోయి 177 పరుగులు చేసి గెలిచింది.

# ఆ ఒక్కడికే అన్యాయం: సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించిన ఐదుగురు క్రికెటర్లు వీరే!






**హైదరాబాద్ పెన్ పవర్:** 2024-25 సీజన్?కు గానూ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుకు ఎంపికైన క్రికెటర్ల జాబితాను విడుదల చేసింది. కాంట్రాక్ట్ జాబితాలో మొత్తం 34 మంది ఆటగాళ్లను నాలుగు వేర్వేరు గ్రేడ్‌లుగా విభజించారు. ఈ సారి సెంట్రల్ కాంట్రాక్ట్ లో మొదటి సారి ఐదుగురు ఆటగాళ్లకు చోటు కల్పించిన బీసీసీఐ.. మరో ఐదుగురు క్రికెటర్లను ఈ లిస్ట్ నుంచి తొలగించింది. రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ , జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా.. గ్రేడ్ %ూ%ం కేటగిరిని నిలుపుకోగా..రిషబ్ పంత్ గ్రేడ్ బి నుంచి గ్రేడ్ ఏ కు ప్రమోట్ అయ్యాడు. గత ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి శ్రేయాస్ అయ్యర్, కిషాన్ లకు సెంట్రల్ కాంట్రాక్ట్ లో బీసీసీఐ చోటు కల్పించింది.

**సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తప్పించిన ఐదుగురు ఆటగాళ్లు వీరే:**

1) అవేష్ ఖాన్: టీమిండియా యంగ్ ఫాస్ట్ బౌలర్ అవేష్ ఖాన్ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తప్పించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. టీమిండియా తరపున అవకాశం వచ్చిన ప్రతిసారి పర్వాలేదనిపిస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లోనూ ఆవేశ్ ఖాన్ అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ అతడి పేరును తొలగించడం దురదృష్టకరం. చివరిసారిగా 2024 నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్ లో టీమిండియా తరపున ఆడాడు. 2022లో అరంగేట్రం చేసిన ఆవేష్ ఖాన్.. ఇప్పటివరకు 8 వన్డేలు, 25 టీ20 మ్యాచ్ లాడాడు.

2) శార్దుల్ ఠాకూర్: శార్దూల్ ఠాకూర్ డిసెంబర్ 2023లో టీమిండియా తరపున చివరిసారిగా ఆడాడు.గాయం కారణంగా 2024 లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గాయం నుంచి కోలుకొని రంజీ ట్రోఫీ ఆడిన శార్దూల్ తనకు తాను నిరూపించుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లోనూ అద్భుతంగా రానిస్తున్నాడు. 2024 లో భారత్ తరపున ఒక్క మ్యాచ్ ఆడకపోవడం కారణంగానే ఈ ఆల్ రౌండర్ కు కాంట్రాక్ట్ లిస్ట్ లో చోటు దక్కించుకోలేకపోయాడు.

3) రవిచంద్రన్ అశ్విన్: డిసెంబర్ 2024లో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్ట్ తర్వాత భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఒక ప్లేయర్ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సెంట్రల్ కాంట్రాక్ట్ లో భాగం కాలేదు. ఈ కారణంగానే అశ్విన్ కాంట్రాక్ట్ జాబితా నుండి తొలగించబడ్డాడు.

4) జితేష్ శర్మ: జితేష్ శర్మ కాంట్రాక్ట్ జాబితా నుండి తొలగించబడటం ఊహించిందే. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ జనవరి 2024 నుంచి టీమిండియా తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. పేలవ ఫామ్ తో భారత జట్టులో స్థానం కోల్పోయాడు. ఇండియా తరపున జితేష్ ఇప్పటివరకు 9 టీ20 మ్యాచ్ లాడాడు. 5) కె.ఎస్. భారత్: టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకున్న కె యస్ భరత్.. ఎన్ని అవకాశాలొచ్చినా ఒక్కసారి కూడా రాణించలేకపోయాడు. దీంతో భారత జట్టులో స్థానం కోల్పోవడంతో పాటు సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి అతనికి ఉద్వాసన పలికారు. రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్లుగా అందుబాటులో ఉండడంతో భరత్‌ను కాంట్రాక్ట్ జాబితా నుండి పూర్తిగా తొలగించారు.

# ఆ రెండు జట్లకు చావో రేవో.. ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటికే





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 ప్రారంభమై ఆదివారం (ఏప్రిల్ 20)తో నెల రోజులైంది. అన్ని జట్లు ఇప్పటివరకు సగం మ్యాచ్ లు ఆడేశాయి. ప్లే ఆఫ్ కు వెళ్లే జట్లేవో.. టోర్నీ నుంచి నిష్క్రమించే జట్లేవో క్లారిటీ వచ్చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జయింట్స్ జట్లు ప్లే ఆఫ్ రేస్ లో దూసుకెళ్తున్నాయి. ఢిల్లీ, గుజరాత్ ఆడిన 7 మ్యాచ్ ల్లో 5 మ్యాచ్ లు గెలిస్తే.. బెంగళూరు, పంజాబ్, లక్నో ఆడిన 8 మ్యాచ్ ల్లో 5 మ్యాచ్ లు గెలిచాయి. ఈ ఐదు జట్లు మరో మూడు మ్యాచ్ లు గెలిచినా రాయల్ గా ప్లే ఆఫ్ లోకి అడుగుపెడతాయి. కోల్ కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ కు వెళ్లాలంటే తీవ్రంగా శ్రమించాల్సిందే. కోల్ కతా మిగిలిన 7 మ్యాచ్ ల్లో 5 విజయాలు సాధించాలి. ఇక ముంబై మిగిలిన 6 మ్యాచ్ ల్లో 4 గెలవాలి. సన్ రైజర్స్ హైదరాబాద్ డేంజర్ జోన్ లో ఉంది. కమ్మిన్స్ సేన ఆడిన 8 మ్యాచ్ ల్లో 3 మాత్రమే గెలిచింది. ఆ జట్టు ప్లే ఆఫ్ కు సాధించాలంటే మిగిలిన 6 మ్యాచ్ ల్లో 5 మ్యాచ్ లు తప్పకుండా గెలిచి తీరాల్సిందే. అన్నిటికంటే దారుణమైన పరిస్థితిలో మాజీ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఉన్నాయి. ఈ రెండు జట్లు కూడా ఆడిన 8 మ్యాచ్ ల్లో కేవలం రెండు మ్యాచ్ లు మాత్రమే గెలిచి టోర్నీ నుంచి నిష్క్రమించే దశలో ఉన్నాయి. చెన్నై, రాజస్థాన్ మిగిలిన 6 మ్యాచ్ ల్లో తప్పకుండా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ కు చేరతాయి. ఒక్క మ్యాచ్ ఓడిపోయినా ఇంటి దారి పట్టడం ఖాయం. ఈ రెండు జట్లకు ప్రస్తుతం నెట్ రన్ రేట్ కూడా మైనస్ ల్లో ఉంది. దీంతో తర్వాత ఆడబోయే మ్యాచ్ ల్లో భారీగా గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజస్థాన్ గురువారం (ఏప్రిల్ 24) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడాల్సి ఉంది. టోర్నీలో నిలవాలంటే ఈ మ్యాచ్ లో గెలుపు తప్పనిసరి. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ శుక్రవారం (ఏప్రిల్ 25) సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడుతుంది. చెన్నై ఈ మ్యాచ్ లో ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# ట్రెండీ లుక్‌తో అనసూయ అరాచకం!

మొదట టెలివిజన్ రంగంలో గుర్తింపు అందుకుని ఆ తరువాత బిగ్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న నటి అనసూయ భరద్వాజ్. ఆమె టాలెంట్ అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. యాంకర్‌గా ఉన్నప్పుడు హ్యూమర్‌తో ఆకట్టుకుంది. తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' లాంటి సినిమాలతో నటిగా ట్రాన్సిషన్ అద్భుతంగా చేసుకుంది. ముఖ్యంగా పుష్పలో 'దాక్షయణి' పాత్ర ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.ఇక లేటెస్ట్ గా అనసూయ చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బ్లాక్ టాప్, స్కై బ్లూ స్కర్ట్‌లో ఓ మోడ్రన్ లుక్‌తో మెరిసిపోతున్న అనసూయ స్టైలిష్ గా దర్శనమిచ్చింది. జస్ట్ క్లాసిక్ లుక్ అని చెప్పుకోవచ్చు. మెటాలిక్ ఫాబ్రిక్ టచ్, జిప్ డిజైన్ విత్ స్లీవ్‌లెస్ స్టైల్‌తో ఈ డ్రెస్సింగ్ మోడర్న్ యూత్‌కు తెగ నచ్చేసినట్లు లైక్స్ చూస్తేనే అర్ధమవుతుంది.ఫోటోల్లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ మూడ్స్‌ను బాగా క్యాచ్ చేస్తూ కనిపించాయి. ఒక్కో పోజ్‌కి వేరే వేరే మూడ్‌ను చూపించగలిగిన అనసూయ ప్రొఫెషనల్ యాక్ట్రెస్‌గా ఎంత అభివృద్ధి చెందినదో స్పష్టంగా తెలుస్తోంది. ఆమె కళ్లలో కనిపిస్తున్న కాన్ఫిడెన్స్, కెమెరా ఫ్రెండ్లీ నేచర్ అన్నీ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు భారీ లైక్స్ వస్తుండగా, అభిమానులు కామెంట్స్‌లో "కిల్లర్ లుక్", "ఎటిట్యూడ్ క్వీన్", "బోల్డ్ అండ్ బ్యూటిఫుల్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌కి ఫ్యాషన్ ట్రెండ్ చెప్పేలా అనసూయ ఈ ఫోటోషూట్‌లో నలుగురికీ ప్రేరణగా నిలుస్తోంది. ప్రస్తుతం స్టార్ మా ఛానెల్‌లో ప్రసారమవుతోన్న 'కిరాక్ బాయ్స్ అండ్ ఖిలాడీ గర్ల్స్ 2' షోకి అనసూయ యాంకర్‌గా వ్యవహరిస్తోంది. ఈ షోలో ఆమె హోస్టింగ్ స్టైల్‌తో పాటు ఈ విధమైన ఫోటోషూట్స్‌తో మరింత ఫాలోయింగ్ పెంచుకుంటోంది. కెరీర్‌లోనే కాకుండా స్టైల్ లోనూ అనసూయ ఎప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉంటుంది అనడానికి ఈ ఫోటోలు నిదర్శనం.





తమన్నా భాటియా గ్లామర్‌ని పునర్నిర్వచించింది



మేఘ చంద్ర పాత్రలో కోమలీ ప్రసాద్ యొక్క స్టైలిష్ అవతార్‌లు తప్పవు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com